మల్లాది వెంకటకృష్ణమూర్తి

కథాకళి

మా ఇంటికి రండి

ఇరవై రెండు సంవత్సరాల తర్వాత భారతదేశం సందర్శించిన బ్రిటీష్‌రాణి ఎలిజబెత్‌టుకి ఆ పర్యటన ఎంతో ఆనందదాయకంగా గడిగిందనీ ఢిల్లీ విమానాశ్రయం నించి తిరిగి లండన్‌వెళ్తూ భారత రాష్ట్రపతితో చెప్పింది తను ఇది వరకు చూసినప్పటికి ఇప్పటికి దేశం ఎంతో ప్రగతిని సాధించిందని చెప్పింది.

విమానంలోకి వెళ్ళాక బ్రిటీష్ రాణి భర్త భర్యని నవ్వుతూ అడిగాడు.

"భారతదేశం నిజంగా ఎంతో ప్రగతి సాధించిందా?"

బ్రిటీష్ రాణి చిరునవ్వే సమాధానంగా ఇచ్చి తమ ప్రత్యేక విమానంలోని లగేజ్‌రేక్ నిండా పేర్చబడివున్న నలభై రెండు లోలు పెట్టెలవంక చూసింది

ఆవిడ భర్త కూడా వాటి వంక చూశాడు

క్వీన్ ప్రెస్ సెక్రటరీ గుర్తు చేసాడు.

"యువర్ హైనస్ ముప్ఫై అయిదువేల ముప్ఫై అయిదు వందల ముప్ఫై అయిదు పుత్తరాలు మొత్తం"

* * *

అంతకు కొన్ని రోజుల ముందు తమ పర్యటనలో భాగంగా బ్రిటీష్ రాణి ఆంధ్రప్రదేశ్ రాజధానికికూడా సందర్శిస్తుందని పేపర్లో ప్రముఖంగా ప్రకటించారు

వార్తా పత్రికలోని ఆ వార్త చదివిన జంట నగరవాసుల్లో కొందరు తమనించి అనేక టేక్సుల రూపంలో పిండుకున్న ధనం. అలా వృధా అవుతున్నందుకు చింతించారు.

"భారతదేశానికి బానిసత్వ దాసాలు ఇంకా పోలేదు" పాతకుల పుత్తరాల శీర్షికలో అనేక పుత్తరాలు ప్రచురింపబడ్డాయి ఆఫీసుల్లో కూడా వుద్యోగులు ఇదే చర్చించుకున్నారు

రాణి రావడంవల్ల తమకి మంచి జరుగుతోందనీ కొందరు ఆలస్యంగా గుర్తించారు కొందరు ముందే పసికట్టేసారు

* * *

బ్రిటీష్ రాణి విమానం ఢిల్లీలో దిగింది డిల్లీలోని తమ అతిథి గృహానికి చేరుకున్న రాణికి ఎంతో ఆశ్చర్యం కలిగించే సంఘటన ఎదురైంది.

ఇరవై ఏడు వేల నాలుగువందల ఆరవై మూడు పుత్తరాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయి బ్రిటీష్ ఎంబసీలోని కొందరు వుద్యోగులని వాటిని చదవడానికి ప్రత్యేకంగా నియమించాల్సి వచ్చింది అన్ని పుత్తరాల్లోని సారాంశం దాదాపుగా ఒకటే

"ఇరవై రెండు సంవత్సరాల తర్వాత మా దేశానికి మళ్ళీ వచ్చే మీకు మా హృదయ పూర్వక స్వాగతం. మా వూరు ఎలాగూ వస్తున్నారు కాబట్టి ఒక్కసారి మా ఇంటికిరండి ఒక్క క్షణ మా ఇంటి ముందాగి మేం ఇచ్చే టీ తాగి వెళ్ళండి మా కోరిక తప్పక మన్నించాలని సవినయంగా కోరుతున్నాం"

ఆ పుత్తరాలన్నీ జంట నగర వాసులనించే రావడం రాణికి ఆశ్చర్యంలో ముంచెత్తింది తనని అభిమానించే వారుతెలుగుదేశంలోని ప్రజలే అవటం ఆవిడకి ఎంతో విచిత్రంగా అనిపించింది ఆ రోజు పోస్టులో మరో నాలుగువేల రెండు వందల పదహారు పుత్తరాలు 'మా ఇంటికి రండి' అని ఆహ్వానిస్తూ వచ్చాయి జంటనగరాల్లోని వివిధ కాలనీలలోని వెల్‌ఫేర్ కమిటీల నించి. ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్ లాంటి అధికారులనించి, పారిశ్రామిక వేత్తలనించి, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఫ్యూన్‌లనించి పోస్ట్ మేన్‌లనించి...దాదాపు అన్ని వృత్తుల వారినించి, అన్ని మతస్థులనించి, జంటనగరాలలోని అన్ని ప్రాంతాలనించి "మా ఇంటికి రండి" అని ఆహ్వానిస్తూ పుత్తరాలు వచ్చాయి

హైద్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగిన క్వీన్‌కి ఆశ్చర్యంగానే కలిగింది కొన్ని లక్షలమంది తనని చూడటానికి వస్తారనుకుంది ఆవిడకి పుత్తరాలు రాసిన వాళ్ళలో ఒక్కశాతం కూడా రాలేదు

ఈ విచిత్రం ఏమిటో కనుక్కోవాలనే ఆసక్తి రాణికి కలిగింది తన రక్షణ నిమిత్తం వచ్చిన స్కాట్‌ల్యాండ్‌యార్డ్‌లోని 'మేటి సి ఐ డి లకి సంగతి చెప్పి తనకి జంట నగరాలనించే తమ ఇళ్ళకి ఆహ్వానిస్తూ పుత్తరాలు రావడంలోని మిస్టరీని కనుక్కోమని కోరింది.

స్కాట్‌లెండ్‌యార్డ్‌లోని అత్యంత శుంఠ అయిన డిటెక్టివ్ కూడా ఆ సంగతి తేటతెల్లంగా కనుక్కునేంత చిన్న విషయం అది.

డిటెక్టివ్ జాన్‌క్రిఫోర్డ్ అరాత్రి రాణిని కలిసి చెప్పాడు

"యువర్ హైనస్. మీ మీద అభిమానంతో కాక తమ సౌకర్యం కోసం హైద్రాబాద్ పౌరులు మిమ్మల్ని ఆహ్వానించారు"

రాణికి అర్థం కాలేదు

మరేం లేదు మీరు వాళ్ళ ఆహ్వానాన్ని మన్నించి వారింటికి వస్తే వాళ్ళ ఇంటి ముందు ప్రభుత్వం వెంటనే రోడ్డు వేస్తుందనే ఆశతో వారు మిమ్మల్ని ఆహ్వానించారు

"ఈ వూళ్ళో రోడ్లున్నాయే?" రాణి ఆశ్చర్యంగా అడిగింది

"యువర్ హైనెస్ మీరు వస్తున్నారని తెలిసి. మీరు ప్రయాణించే మార్గంలో రోడ్లు ఇటీవలే వేయబడ్డాయి మిగతాచోట్ల రోడ్లు వేసి దాదాపాలం అయింది ప్రస్తుత ప్రభుత్వం పిసినారి ప్రభుత్వం అని భావిస్తున్నారు ప్రజలంతా రోడ్లు వెయ్యడానికి ధనాన్ని విడుదల చేయడానికి ముఖ్యమంత్రి సుముఖంగాలేరని ప్రజలనుకుంటున్నారు"

ఆ పుత్తరాలన్నీ బ్రిటీష్ క్వీన్ సావనీర్‌గా తమ దేశానికి తీసుకెళ్ళడానికి వెంటనే నిర్ణయించుకుంది

*